# कण्ठस्थ श्लोकाः - भावाः

# కంఠస్థ శ్లోకాలు - భావాలు

## परोपकाराय सतां विभूतयः

*1. तमध्वरे विश्वजिति क्षितीशं
निःशेषविश्राणितकोशजातम् ।
उपात्तविद्यो गुरुदक्षिणार्थी
कौत्सः प्रपेदे वरतन्तुशिष्यः ॥

(తమధ్వరే విశ్వజితి క్షితీశం
నిఃశ్శేషవిశ్రాణితకోశజాతమ్ ।
ఉపాత్తవిద్యో గురుదక్షిణార్థీ
కౌత్సః ప్రపేదే వరతంతుశిష్యః ॥)

భావం : రఘుమహారాజు 'విశ్వజిత్' అనే యాగం చేసి ఆ యాగంలో తనకున్న సమస్త సంపదలను దానం చేశాడు. అటువంటి రఘుమహారాజు దగ్గరికి వరతంతు మహర్షికి శిష్యుడైన కౌత్సుడు గురుదక్షిణ ఇవ్వడానికి కావలసిన ధనాన్ని అడగడానికి వచ్చాడు.

*2. सर्वत्र नो वार्तमवेहि राजन्नाथे
कुतस्त्वय्यशुभं प्रजानाम् ।
सूर्ये तपत्यावरणाय दृष्टेः
कल्पेत लोकस्य कथं तमिस्रा ॥

(సర్వత్ర నో వార్తమవేహి రాజన్నాథే
కుతస్త్వయ్యశుభం ప్రజానామ్ ।
సూర్యే తపత్యావరణాయ దృష్టేః
కల్పేత లోకస్య కథం తమిస్రా ॥)

భావం : ఓ రాజా! నీ రాజ్యపాలనలో ప్రజలందరూ క్షేమంగా ఉన్నారు. ప్రజలకు ఎటువంటి కష్టము లేదు. సూర్యుడు ప్రకాశిస్తుండగా చీకటి లోకం చూపును అడ్డుకోలేదు కదా!

*3. शरीरमात्रेण नरेन्द्र तिष्ठ
न्नाभासि तीर्थप्रतिपादितर्धिः ।
आरण्यकोपात्तफलप्रसूतिः
स्तम्बेन नीवार इवावशिष्टः ॥

(శరీరమాత్రేణ నరేంద్ర తిష్ఠ
న్నాభాసి తీర్థప్రతిపాదితర్ధిః ।
ఆరణ్యకోపాత్తఫలప్రసూతిః
స్తంబేన నీవార ఇవావశిష్టః ॥)

భావం: ఓ రాజా! నీవు నీ సంపదను పూర్తిగా సజ్జనులకు దానం చేశావు. అటువంటి నీవు అడవిలో మునులు ధాన్యం తీసుకున్న తరువాత కేవలం కాండంతో మిగిలిపోయిన మొక్కవలె ప్రకాశిస్తున్నావు.

*4. स्थाने भवानेकनराधिपः
सन्नकिञ्चनत्वं मखजं व्यनक्ति ।
पर्यायपीतस्य सुरैर्हिमांशोः
कलाक्षयः श्लाघ्यतरो हि वृद्धेः ॥

(స్థానే భవానేకనరాధిపః
సన్నకించినత్వం మఖజం వ్యనక్తి ।
పర్యాయపీతస్య సురైర్హిమాంశోః
కళాక్షయః శ్లాఘ్యతరో హి వృద్ధేః ॥)

భావం : ఓ రాజా! నీవు సార్వభౌముడవైయుండి యజ్ఞం చేసి, ఉన్న సంపదనంతా దానం చేసి, పేదరికాన్ని పొందటం యుక్తంగానే ఉంది. దేవతలు అమృతం తాగిన తరువాత అమృతకిరణాలు గల చంద్రుడు తరగిపోతాడు. అతని ఈ క్షయం వృద్ధి కంటే గొప్పది కదా!

| | |
|---|---|
| *5. **तदन्यतस्तावदनन्यकार्यो** | (తదన్యతస్తావదనన్యకార్యో |
| **गुर्वर्थमाहर्तुमहं यतिष्ये ।** | గుర్వర్థమాహర్తుమహం యతిష్యే । |
| **स्वस्त्यस्तु ते निर्गलिताम्बुगर्भं** | స్వస్త్యస్తు తే నిర్గళితాంబుగర్భం |
| **शरघ्दनं नार्दति चातकोऽपि ॥** | శరద్ఘనం నార్దతి చాతకోऽపి॥) |

**భావం :** అందువలన గురుకార్యం తప్ప మరొక పని లేని నేను గురుదక్షిణ కోసం మరొకరి దగ్గరకు వెళ్ళి ప్రయత్నం చేస్తాను. నీకు శుభమగుగాక! చాతకపక్షి కూడా వర్షించని శరన్మేఘాన్ని యాచించదు కదా!

| | |
|---|---|
| *6. **जनस्य साकेतनिवासिनस्तौ** | (జనస్య సాకేతనివాసినస్తౌ |
| **द्वावप्यभूतानभिनन्द्य सत्त्वौ ।** | ద్వావప్యభూతానభినంద్య సత్త్వౌ । |
| **गुरुप्रदेयाधिकनिः स्पृहोऽर्थी** | గురుప్రదేయాధికనిః స్పృహోऽర్థీ |
| **नृपोऽर्थिकामादधिकप्रदश्च ॥** | నృపోऽర్థికామాదధికప్రదశ్చ ॥) |

**భావం :** గురువుకు సమర్పించవలసినదానికంటే ఎక్కువ డబ్బును తీసుకోవడానికి కౌత్సుడు ఇష్టపడలేదు. అందుకు తనకు కావలసినంత మాత్రమే ఇవ్వమని కోరాడు. ఆ రఘుమహారాజు కౌత్సుని కోసం సంపాదించిన ఆ ధనాన్ని అడిగిన దానికంటే ఎక్కువగా ఉన్నప్పటికి అతనికే ఇవ్వాలనుకుంటున్నాడు. ఇలా యాచకుడు, దాత ఇద్దరునూ అయోధ్యానగరంలోని ప్రజలు మెచ్చుకునేలా ప్రవర్తించారు.

## वयं शिक्षेम तिर्यग्भ्यः

| | |
|---|---|
| *7. **सिंहादेकं बकादेकं षट्** | (సింహాదేకం బకాదేకం షట్ |
| **शुनस्त्रीणि गर्दभात्** | శునస్త్రీణి గర్దభాత్ । |
| **वायसात् पञ्च शिक्षेत** | వాయసాత్ పంచ శిక్షేత |
| **चत्वारि कुक्कुटादपि ॥** | చత్వారి కుక్కుటాదపి ॥) |

**భావం :** సింహం నుండి ఒక లక్షణం, కొంగను చూసి ఒక లక్షణం, కుక్కను చూసి ఆరు లక్షణాలు, గాడిదను చూసి మూడు లక్షణాలు, కోడిని చూసి నాలుగు లక్షణాలు, కాకిని చూసి ఐదు లక్షణాలు మానవులు నేర్చుకోవాలి.

| | |
|---|---|
| *8. **प्रभूतमप्लकार्यं वा यो** | (ప్రభూతమల్పకార్యం వా యో |
| **नरः कर्तुमिच्छति ।** | నరః కర్తుమిచ్ఛతి । |
| **सर्वारम्भेण तत्कुर्यात्** | సర్వారంభేణ తత్కుర్యాత్ |
| **सिंहादेकं प्रकीर्तितम् ॥** | సింహాదేకం ప్రకీర్తితమ్ ॥) |

**భావం :** మానవుడు ఏదైనా చిన్నపని కాని, పెద్దపని కాని చెయ్యాలనుకున్నప్పుడు తన సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించి ఆ పనిని మొదలుపెట్టాలి. ఈ లక్షణం సింహం నుండి నేర్చుకోవాలి.

| | |
|---|---|
| *9. **सर्वेन्द्रियाणि संयम्य** | (సర్వేంద్రియాణి సంయమ్య |
| **बकवत् पण्डितो जनः ।** | బకవత్ పండితో జనః । |
| **कालदेशोपपन्नानि** | కాలదేశోపపన్నాని |
| **सर्वकार्याणि साधयेत् ॥** | సర్వకార్యాణి సాధయేత్ ॥) |

**భావం :** పండితుడైన మానవుడు ఇంద్రియాలను అదుపులో ఉంచుకొని సరైన సమయంలో, సరియైన ప్రదేశంలో కార్యసాధన కోసం ప్రయత్నం చెయ్యాలి. ఈ లక్షణం కొంగ నుండి నేర్చుకోవాలి.

***10. बह्वाशी स्वल्पसन्तुष्टः**
**सुनिद्रः शीघ्रचेतनः ।**
**प्रभुभक्तश्च शूरश्च**
**ज्ञातव्याः षट् शुनो गुणाः ॥**

(బహ్వాశీ స్వల్పసంతుష్టః
సునిద్రః శీఘ్రచేతనః ।
ప్రభుభక్తశ్చ శూరశ్చ
జ్ఞాతవ్యాః షట్ శునో గుణాః ॥)

**భావం:** కుక్క ఎక్కువగా తింటుంది. అల్ప సంతోషి, బాగా నిద్రపోతుంది. సులభంగా నిద్రలేస్తుంది, యజమానిపై విశ్వాసంతో ఉంటుంది. శత్రువుల విషయంలో పరాక్రమం చూపిస్తుంది. ఈ ఆరు లక్షణాలను కుక్కను చూసి మనం నేర్చుకోవాలి.

***11. अविश्रामं वहेद्भारं**
**शीतोष्णं च न विन्दति ।**
**ससन्तोषस्तथा नित्यं**
**त्रीणि शिक्षेत गर्दभात् ॥**

(అవిశ్రామం వహేద్భారం
శీతోష్ణం చ న విందతి ।
ససంతోషస్తథా నిత్యం
త్రీణి శిక్షేత గర్దభాత్ ॥)

**భావం :** గాడిద విశ్రాంతి లేకుండా బరువులు మోస్తుంది. చలిని, వేడిని లెక్కించదు. ఎప్పుడూ సంతోషంగా ఉంటుంది. ఈ మూడు విషయాలను గాడిద నుండి నేర్చుకోవాలి.

***12. सूक्ष्मदर्शनधार्ष्ट्ये च**
**काले चाहारसङ्ग्रहम् ।**
**अप्रमादमनालस्यं**
**पञ्च शिक्षेत वायसात् ॥**

(సూక్ష్మదర్శనధార్ష్ట్యే చ
కాలే చాహారసంగ్రహమ్ ।
అప్రమాదమనాలస్యం
పంచ శిక్షేత వాయసాత్ ॥)

**భావం :** నిశితంగా పరిశీలించడం, గొడవపడడం, సరైన సమయంలో ఆహారాన్ని సంగ్రహించడం, ప్రమాదం లేకుండా జాగ్రత్తపడడం, సోమరితనం లేకపోవడం అనే ఐదు లక్షణాలను కాకి నుండి మనం నేర్చుకొనవలెను.

***13. युद्धं च प्रातरुत्थानं**
**भोजनं सह बन्धुभिः ।**
**स्त्रियमापद्गतां रक्षेत्**
**चत्वार्येतानि कुक्कुटात् ॥**

(యుద్ధం చ ప్రాతరుత్థానం
భోజనం సహ బంధుభిః ।
స్త్రియమాపద్గతాం రక్షేత్
చత్వార్యేతాని కుక్కుటాత్ ॥)

**భావం :** యుద్ధం చెయ్యడం, వేకువ సమయంలో నిద్ర లేవడం, బంధువులతో కలిసి భోజనం చెయ్యడం, స్త్రీలు ఆపదలో ఉన్నప్పుడు రక్షించడం అనే నాలుగు లక్షణాలను కోడిని చూసి మనం నేర్చుకోవాలి.

M. Prasanth. M.PRASANTH

PDF Created Using

Camera Scanner

Easily Scan documents & Generate PDF

https://play.google.com/store/apps/details?id=photo.pdf.maker